# పేదల సంక్షేమానికి పెద్దపీట




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 06 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08

# 6 నెలల్లో గ్రామ పంచాయతీ భవనం, డ్రైనేజీ నిర్మాణం పూర్తి



గ్రామ సభకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజర య్యారు. వివిధ కార్యక్రమాల నిమిత్తం అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే సాయిపేట గ్రామంలో గ్రామ సభ జరుగుతున్న నేపథ్యంలో ఆ గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనుకోని అతిథిలా వచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారిని చూసి గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల తర్వాత మొట్ట మొదటి సారి నిర్వహిస్తున్న గ్రామ సభలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పను లను గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు ప్రాధాన్యత క్రమంలో చెప్పటాలని సూచిం చారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిలావస్థలో ఉందని కావున గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామంలో ప్రధాన రహదారి వెంట డ్రైనేజి నిర్మాణం చేయాలని అన్నారు. ఈ రెండు పను లకు వెంటనే సంబంధిత శాఖ అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని పంచాయతీ కార్యదర్శికి, సర్పంచ్ లక్ష్మి నాగరాజుకు సూచించారు. 6నెలలలో గ్రామ పంచాయతీ భవ నం, డ్రైనేజి నిర్మాణం పూర్తి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలు చోట్ల విద్యుత్ సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాడంతో వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి నాగరాజు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ స్తులుపాల్గొన్నారు.

# హోరెత్తుతున్న మున్సిపల్ ప్రచారం



వివరాలు మెయిన్‌లో...



# ముఖ్యమంత్రి పర్యటనకు లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

**జాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో ఈ నెల 8న ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఒసి కార్యాలయంలో సీఎం పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, దేవాదాయ, డిఆర్‌డిఒ, ఎక్సైజ్, ఆర్‌డబ్ల్యూఎస్, రవాణా, ఆర్‌టిసి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, సిఎం పర్యటన సందర్భంగా శాఖల వారిగా నిర్వర్తించాల్సిన విధులపై దిశాని ర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సిఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను వివరించారు. హెలిప్యాడ్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదే శించారు. కోటంచ, చెల్పూర్ రెండు హెలిప్యాడ్‌ల వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం కొడవటంచలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ హెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో మన జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సిఎం పర్యటన సమాచా రం తెలియజేయాలని తెలిపారు. సిబ్బంది, వీఐపీ పా సులు, వాహన పా సుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, డిఆర్‌డిఓ బాలకృష్ణ, ఆర్‌డబ్ల్యూ ఎస్ఇఇశ్వేత, ఆర్‌టిసి డిఎం ఇందు, డిపిఒ శ్రీలత, పిఆర్ ఇఇ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్థిరమైన వ్యవసాయమే లక్ష్యం: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ:**నేల మన సంపద, దాన్ని కాపాడుకుంటేనే మనకు భవిష్యత్తు అం దుకే స్థిరమైన వ్యవసాయం లక్ష్యంగా సాగాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. భూమి ఆరోగ్యం పరిరక్షణ పంట దిగుబడుల పెంపు భవిష్యత్తు తరా లకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ మోడల్ స్కూల్ స్టేషన్‌ఘనపూర్‌లో గురు వారం స్కూల్ సాయిల్ హెల్త్ పొగ్రామ్ నిర్వయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లడారు. విద్యార్థులు నేల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైందని, నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగు తుందన్నారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసర మైన పోషకాలను మాత్రమే వినియోగించుకోవచ్చునని దీని వలన పంట దిగుబడులు పెరిగడమే కాకుండా నేల కాలుష్యం కూడా తగ్గుతుందన్నారు. నేల స్వభాగం గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని, ఆర్‌డిఓ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి చంద్ర కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**సిఎం కప్ గ్రామీణ ప్రతభకు గ్లోబల్ వేదిక**

సిఎం కప్ గ్రామీణ ప్రతిభకు గ్లోబల్ వేదిక అని జనగామ జిల్లా కలె క్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. గురువారం జడ్‌పిహెచ్ఎస్ స్టేషన్ ఘనపూర్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు యువత, చదువుతోపాటు క్రీడలలో రాణించాలనే ఉద్దే శ్యంతోనే గ్రా మీణ, మండల, నియోజకవర్గ స్థాయిలో సిఎం కప్ పోటీలను నిర్వయించడం జరుగుతుందన్నారు. క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని క్రీడ లతో శారీర దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకన్న, తహశీల్దార్, ఎంపిడిఓ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నెక్కొండ సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే సమావేశం అనంతరం గురువారం నెక్కొండ మండల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, బిసి నేత పెండ్యాల హరిప్రసాద్‌ను మండల సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షులు మాదాసు రవి, కార్యదర్శి పడాల రవికుమార్, ఉపాధ్యక్షులు యాసం కుమారస్వామి, కోశాధికారి బొల్లం రాములు, సంఘం సలహాదారులు గౌరవ సభ్యులు బైరు కుమారస్వామి, సుంకరి ప్రసాద్, చిన్నకొర్పోలు సంఘం అధ్యక్షులు ఆత్మకూరి సతీష్, అలాగే శ్రీనివాస్, సారంగపాణి, సారయ్య, బండారి అనిల్, ఈదుల యాకయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సర్పంచ్ సునీత ప్రచారం

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ 12 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున గూడూరు మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ బీరం శ్రీపాల్ రెడ్డి సతీష్‌రావు ఉపసర్పంచ్ చంటి స్వామి రాజేష్ మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట సుభాష్ చేతి గుర్తుకు ఓటు వేయాలని గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 12 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గూడూరు సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ మాట్లాడుతూ 12 వ వార్డులో కోట సుభాష్ భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి మన ఎమ్మెల్యే మురళినాయక్ అన్ని విధాల అభివృద్ధి చేస్తారని వారు తెలిపారు.

## పగిడిద్దరాజుకు ఘనంగా తిరుగువారం



**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు మండలంలోని జగన్నాయకులగూడెం పగిడిద్దరాజుకు తిరుగువారం పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు.జగనాయకుగూడెం గ్రామాలకు చెందిన మహిళలు సర్పంచ్ సోలం రాధా సాగర్ బోనం సమర్పించి పగిడిద్దరాజుకు కైవేద్యం సమర్పించారు.ఆదివాసి సాంప్రదాయం ప్రకారం పూజూలు చేసి డోలి వాయిద్యాలతో కార్యక్రమాలు నిర్వహించారు,ఈకార్యక్రమంలో దోర పటేళ్లు తినక దేవేందర్ తాటి శ్రీను కోరం రమేష్ పెనుక ప్రమీల వడ్డెలు పాపయ్య రవి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత పవన్ యాదవ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/తొర్రూరు :** సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విజయం సాధించి సొంతగడ్డ అయిన తొర్రూరుకు వచ్చిన క్రీడాకారుడు బొల్లు పవన్ యాదవ్‌కు ప్రజలు, క్రీడాకారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బొల్లు పవన్ యాదవ్ పోటీలో విజయం సాధించి తొర్రూరుకు చేరుకోవడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్‌తో పాటు నాయకులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఛాంపియన్ షిప్ పోటీలో విజయం సాధించిన పవన్ యాదవ్‌ను అభినందించారు. ఈ విజయం యావత్ తెలంగాణకు గర్వకారణమన్నారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, పెదగాని సోమయ్య, కొలుపుల శంకర్, బసనబోయిన ఐలమ్మ, ముద్దసాని సురేశ్, రాజేశ్‌యాదవ్, కొలుపుల రాంచందర్, బొల్లు మురళి, యర్రం రాజు, దేగ ఉదయ్‌కుమార్, మధుగాని కుమార్, మచ్చ దేవేందర్, మందపురి శ్రీధర్, మార్క రమేశ్, బానోతు సోమన్న, ఎండి.బషీర్‌తో పాటు క్రీడాకారులు, క్రీడాభిమానులు, తొర్రూరు యాదవ సంఘం, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులపై కేంద్ర ప్రభుత్వానిది కపట ప్రేమ

### గ్రామ స్వరాజ్య రైతు సంఘం అధ్యక్షుడు రామచంద్రరావు

**ప్రజాపక్షం/శాయంపేట :** కేంద్ర ప్రభుత్వం రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తుందని గ్రామ స్వరాజ్య రైతు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్గుల రామచంద్రరావు విమర్శించారు. శాయంపేట మండలంలోని వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు మూడు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులు ఆశించిన విధంగా నిధులు కేటాయించకపోవడం పై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైతుల పండించిన పంటలకు మద్దతు ధర లేకపోవడం రైతులను నిండా ముంచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు ధరలో నిర్ణయించే అధికారం రైతులకే ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. మద్దతు ధరను పెంచడంలో దానికి చట్ట బద్ధతను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో పసుపు బోర్డును ఏర్పాటు చేయకపోవడం తెలంగాణ ప్రభుత్వం పై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసిందన్నారు. అదేవిధంగా వ్యవసాయ పరిశోధనలు చేయకపోవడం వలన రైతులకు పంటలను తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. రైతు పరిశోధనలకు కేంద్రం బడ్జెట్లో ఎలాంటి నిధులను కేటాయించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆదాయాన్ని పెంచడంలో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని రామచందర్రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకర్ల ద్వారా అత్యధిక పంట రుణాలను ఇవ్వాలని ఆయన కోరారు. పరిశ్రమ అధిపతులకు ఇస్తున్న విధంగా రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించి పంటల ఉత్పత్తులు పెంచే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు రైతు నాయకులు పాల్గొన్నారు.

## పస్రాలో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు

### ఇష్టా రాజ్యంగా కెమికల్స్‌తో ప్రజల ప్రాణాలపై వ్యాపారం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పస్రా గ్రామంలో జాతీయ రహదారి వెంట మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటం ఆందోళన కలిగిస్తోంది ఒక ప్లాంట్లు సక్సెస్ కాగానే అదే యజమానులు బ్రాంచీల పేరుతో మరిన్ని ప్లా ంట్లను ప్రారంభిస్తూ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు గ్రామ పరిధిలోనే జాతీయ రహదారి పక్కపక్కనే తొమ్మిదికి పైగా వాటర్ ప్లాంట్లు నడుస్తున్నాయి ఈ ప్లాంట్లకు సంబంధిత శాఖల అనుమతులు లైసన్సులు నీటి నాణ్యత సర్టిఫికెట్లు ఉన్నాయా అన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేదు అత్యంత ఆందోళనకర అంశం ఏమిటంటే నీటి శుద్ధి పేరుతో ఇష్టారాజ్యంగా కెమికల్స్ వినియోగాస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు కిడ్నీ సమస్యలు జీర్ణ సంబంధిత వ్యాధులు ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే ముప్పు ఉందని నిపుణులు చెబుతున్నారు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు ఎటువంటి పర్మిషన్ లేకుండానే ప్లాంట్లు నడుస్తున్నాయి అధికారులు తనిఖీలు చేయడం లేదు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేది ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు ఫుడ్ సేఫ్టీ విభాగం కాలుష్య నియంత్రణ మండలి పంచాయతీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమగా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న ఈ నిర్లక్ష్యానికి ఎప్పుడు ముగింపు పస్రాలో అక్రమ వాటర్ ప్లాంట్ల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## అభివృద్ధి శూన్యం ఖర్చులు ఘనం

### సిపిఐ నాయకులు గొల్లెన నాగరాజు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామశివారులోని సమ్మక్క,సారక్క ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో సమ్మక్క సారక్క ఆలయ కమిటీ సభ్యులు,గ్రామసర్పంచ్ పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ నాయకులు గొల్లెన నాగరాజు అన్నారు.గురువారం వేలేరు మండలంలోని పీచర గ్రావారుశివారులోని సమ్మక్క,,సారక్క ఆలయహుండీలెక్కింపు కార్యక్రమంలోభాగంగా సమ్మక్క,సారక్క ఆలయ దేవతలను దర్శించుకొని మాట్లాడుతూ గతంలో సమ్మక్క,సారక్క ఆలయ అభివృద్ధికోసం ఎంతోమంది కృషిచేశారాని నేడు ఆలయ అభివృద్ధికోసం రాజకీయనాయకులు గ్రామసర్పంచ్,కమిటీసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవాచేశారు. ఈసంధర్భంగా నాగరాజు మాట్లాడుతూ గతంలో భక్తులు సమ్మక్క, సారక్కను దర్శించు కోవడానికి భక్తులు తండోపతండాలుగా సమ్మక్క సారక్కను దర్శించుకోవడానికి వచ్చేవారని నేడు ఆలయాన్ని సందర్శించడానికి గ్రామంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకుల వ్యక్తిగత కక్షలతోనే భక్తులు సందర్శించలేదని ఇలాంటి సంఘటనలు పురనావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు.

## సాంస్కృతిక వికాసానికి యువజన ఉత్సవాలు

### కాకతీయ విశ్వవిద్యాలయ విసిప్రతాప్ రెడ్డి




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే ప్రధాన వేదికలుగా యువజనోత్సవాల కార్యక్రమాలు నిలుస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 విజన్ సాధన దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో యువత పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ పెంపొందించడంలో ఇటువంటి ఉత్సవాలు విశేషంగా దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలోని అంతర్లీన ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు.ఈ సందర్భంగా కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవంలో 13 అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ యువజన ఉత్సవాల నిర్వాహణ బాధ్యతను ఆర్ట్స్ కళాశాలకు అప్పగించడం గర్వకారణమని తెలిపారు. కేయూ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఇస్తారి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా మిమిక్రీ కళాకారుడు వెంకీ తన ప్రదర్శన ద్వారా యువతలో ఉత్సాహాన్ని నింపారు.అదే విధంగా ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే నాగరాజు ప్రచారం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 5వ వార్డు అభ్యర్థి భూక్య స్రవంతి–నరేష్ మద్దతుగా ఎమ్మెల్యే నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అభ్యర్థి భుక్య స్రవంతి – నరేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ దుబ్బెట తండా, సవట్ తండాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తండా వాసులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే నాగరాజు కు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఖమ్మం హైవే నుంచి గుబ్బెట్ట రూ.3 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే రూ.2 కోట్ల నిధులతో బంజారా భవన్ మంజూరు చేయించామని అన్నారు.వడ్ల కొనుగోలులో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే కొత్త ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ఇప్పటివరకు రూ.34 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుమారు రూ.294 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మినీ స్టేడియం, సబ్ జైలు, మున్సిఫ్ కోర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ పనులలో అవుట్‌సోర్సింగ్ ఉంటే వచ్చే ఉద్యోగాల్లో స్థానికులకే తొలి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జరుగుతున్న అభివృద్ధి ఏమిటో ప్రజలు గమనించాలని, 5వ వార్డు అభ్యర్థి భూక్య స్రవంతి – నరేష్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గిరిజన సోదర సోదరీమణులను ఎమ్మెల్యే నాగరాజు కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, ఇన్‌చార్జ్ జాటోతు శ్రీనివాస్ నాయక్,స్థానిక నాయకులు మోహిబుబ్, రమేష్, మంగ్య ,తారాభాయ్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే భూపాలపల్లి అభివృద్ధి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :గత బిఆర్ఎస్ హయాంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో భూపాలపల్లి అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 18, 23 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి లు రాయిశెట్టి పద్మ కనకయ్య, గ్యాదంగి తిరుపతి ల గెలుపును కాంక్షిస్తూ కార్నర్ మీటింగ్లలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న కు గ్రామంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా చేసి జయశంకర్ ఉద్యమ నాయకుని పేరు పెట్టి జిల్లా ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక భూపాలపల్లి అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన అందజేసింది అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అమలు కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా ఏర్పాటు చేసే అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో భూపాలపల్లి జిల్లా ఉంటుందో పోతుందో తెలియని అయోమయ స్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. జిల్లాలను కుదించడం కోసమే కేబినెట్ కమిటీ వేసిందని, భూపాలపల్లి జిల్లా తరలిపోతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయములోనే భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి ఓసి టు వరకు సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు కార్యక్రమం అట్లాగే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటిని అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం దేనని అన్నారు. మళ్లీ మున్సిపల్ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ఓట్లు అడుగుతారని, ఓటు వేసే ముందు ఇచ్చిన హామీలు ఏమైనాయని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అన్నారు. భూపాలపల్లి మరింత అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ కౌన్సిలర్ల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మందల రవీందర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గుర్తూరు మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6,7,8,9 తరగతిలో ప్రవేశం పొందేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్ సెంటర్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125లు, ఓసీ విద్యార్థులకు రూ.200ల ఫీజు ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 28వరకు చివరి తేది అని తెలిపారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో ప్రధాన పూజారి ఇందుర్తి జానకి రామారావు శర్మ, మండలేముల దుర్గా ప్రసాద్ శర్మ, ఎలబాక కృష్ణ శర్మ వేదపండితుల సమక్షంలో శతాధిక కలశ పూజ, గణపతి హోమం ఘటాభిషేకాలు పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని మౌటం కుమార స్వామి ఏర్పాటు చేశారు. జక్కు కృష్ణమూర్తి గౌడ్, నంగునూరి సాగర్ బాబు, కొండ నరేష్, పెండ్యాల చంద్రారెడ్డి, అపరాధి సుధాకర్, ఎండపెల్లి మాల్లారెడ్డి, మౌటం శ్రీనివాస్, పల్లపు రవి, వేముల హరికృష్ణ, నిమ్మటూరి శ్రీరామ్ శర్మ, పెండెం సురేందర్ శర్మ, తుమ్మ మనోజ్, దిడ్డి శ్రావణ్, విలాసాగరం వీర స్వామి గౌడ్, మండల వెంకటస్వామి పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం నిర్వహించారు. తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొన్నె గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్ సూచించారు.తల్లులు ఆరోగ్యంగా ఉన్నపుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. చిన్నారులకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలని, పారిశుద్ధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# జక్కం రవికుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి జక్కం రవికుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్రజ్యోతి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం భూపాలపల్లి 30వ వార్డులో జక్కం రవికుమార్ గెలుపును కోరుతూ గండ్ర జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూపాలపల్లి నీ అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినాక ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. ప్రజలు ఆలోచించి భూపాలపల్లి అభివృద్ధి కొరకు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి జక్కం రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి, మండల నాయకులు ధరణి రమణాచారి, కాసర్ల దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డు సమ్మయ్య, గుర్రం సమ్మయ్య, కంకణాల సమ్మిరెడ్డి, బాబర్ భాష ,పట్టణ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:**కార్మికులు, రైతులకు ఉరితాడుగా మారిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా వారికి వేతనాలు చెల్లించాలని ఏఐటియూసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల కిత్రమే పోరాడి సాధించుకున్న కార్మిక వర్గానికి ఉపయోగపడే 29 కార్మిక చట్టాలను గురువారం నరేంద్ర మోడీ గవర్నమెంట్ తుంగలో తొక్కి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. కార్మికులు, కర్షకులు కంటగింపుగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని 29 కార్మికుల చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన, సమావేశంలో సబ్బండ వర్గాల కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు అసంఘటిత రంగ కార్మికులు స్కీం వర్కర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నూతన విద్యుత్ బిల్లు దాని మూలాన కూడా వినియోగదారులు చాలా ఇబ్బందులు పడే ప్రమాదం వినియోగదారులు చాలా ఇబ్బందులు పడే ప్రమాదం ఉన్నందున అతి ప్రమోదమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసుకునే వరకు సమరశీల ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని అందులో భాగంగా ఈ నెల 12న జరిగే సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముత్యాల, ఇంజం కొమురయ్య, వడి సారయ్య, గుంజె శ్రీనివాస్, మాతంగి శ్యాంసుందర్, బుడిమె సదయ్య, బోడ రమేష్, మర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో జోరందుకున్న మున్సిపల్ ప్రచారాలు



**ప్రజాపక్షం/ములుగు:**నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో ములుగు మున్సిపల్ కావడం వలన మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు ఏ వార్డుకు ఆ వార్డు అభ్యర్థులు ఓటర్ల వద్దకు చేరి ఓటు లేసి గెలిపించాలని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపల్ ములుగు ఇప్పుడు మున్సిపల్ కూడా కాంగ్రెస్ అభ్యర్థులే ఎక్కువ సీట్లు వస్తాయని కాంగ్రెస్ అభ్యర్థులు అనుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలలో ములుగు జిల్లాలో ఎక్కువ శాతం కాంగ్రెస్ సర్పంచ్‌ను గెలవడం వలన ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తామని కాంగ్రెస్ అభ్యర్థులు అనుకుంటున్నారు. అలాగే బిజెపి అభ్యర్థులు కూడా కేంద్రంలో మోడీ నిధులను గ్రామ పంచాయతీలకు కేటాయించి గ్రామాల అభివృద్ధి కొరకు నిధులు ఇవ్వడం వలన బిజెపి అభ్యర్థులు కూడా మాదే జయమని ధైర్యంతో బిజెపి అభ్యర్థులు తిరుగుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం ఉన్నప్పుడు కెసిఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలే అవి చూసిన ప్రజలు ఓటర్లు టిఆర్ఎస్ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికలలో గెలిపిస్తారని వారు కూడా ధైర్యంగా ఉన్నారు. ములుగు మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది.

# బండి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ బృందం

**ప్రజాపక్షం/ములుగు:**ఎఐటియుసి ములుగు జిల్లా అధ్యక్షులు సిపిఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య తల్లి బండి సమ్మక్క మరణించగా వారి కుటుంబాన్ని సిపిఐ బృందం గురు వారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజద్ పాష, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి, తాడ్వాయి కార్యదర్శులు ముత్యాల రాజు, వడి సారయ్య, నాయకులు ఇంజం కొమురయ్య, గుంజె శ్రీనివాస్, బోడ రమేష్, బుడిమె సదయ్య, మర్రి స్వామి, రాజేందర్, శ్యామ్‌సుందర్, తదితరుల ఉన్నారు.

# ప్రజలను మభ్య పెట్టే వాగ్దానాలు చేస్తున్నారు

**ప్రజాపక్షం/నర్సాపూర్:**2వ వార్డు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ నర్సాపూర్ పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందింది. కెసిఆర్ పథకాలు ప్రజలకు కనపడుతున్నాయి. ప్రతి వార్డు లో కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు జ్ఞాపకం చేస్తున్నారని ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన పనులు లేవని అన్నారు. కెసిఆర్ ఇచ్చిన పథకాలు మాత్రమే ప్రజలకు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. 2 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్ర భుతవ్ం ఇచ్చిన హామీలు మాత్రం జరగలేదని వారు అన్నారు. ఏ ఒక్క లబ్ధిదారునికి పథకాలు అందలేవని మళ్లీ కెసిఆర్ వస్తేనే మా వార్డులు అభివృద్ధి చెందుతాయని వారు అన్నారు. 2వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తాను. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహిళలు కార్యకర్తలుపాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి విద్యుత్ సదస్సులు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** విద్యుత్తు వినియోగదారుల సమస్యలు తెలుసుకోవడానికి ఫిర్యాదుల పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నామని విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక చైర్ పర్సన్ (సి జి ఎఫ్ 1) ఎన్. వి వేణుగోపాల చారి అన్నారు.హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం గురువారం ఎల్లాపూర్ గ్రామ సబ్ స్టేషన్ లో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వినియోగదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని వినతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, వినియోగదారుల ఇండ్లకు వెళ్లి సమస్యను రెండు రోజులలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సమస్యలను నిర్దేశించిన సమయంలో పరిష్కరి ంచకపోతే తగిన ఆధారాలతో వినియోగదారుల ఫోరం దృష్టికి తెలపాలని సూచించారు. సమస్యలపై వినియోగదారులు వాట్సాప్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేస్తే పరిష్కరించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ నెంబర్ కె.రమేష్, ఎన్ దేవేందర్ మెంబర్ ఫైనాన్స్ , ఇండిపెండెంట్ మెంబర్ఎస్ ఇ ఓ పి మధుసూదన్, డిఇఓపి మల్లికార్జున్, ఎస్ ఏ ఓ హెచ్ ఎన్ కే నవీన్, ఏడిఈ హసన్ పర్తి పి అశోక్, ఏఈ లు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సాయిబాబా మందిరంలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సృజన సంతోష్ సుమారు 78 మందికి దంత సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ సృజన సంతోష్ మాట్లాడుతూ “దంత ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రోజుకు రెండు సార్లు పళ్లు బ్రష్ చేయడం, మిఠాయిలు అధికంగా తీసుకోకుండా ఉండటం, సమయానికి దంత పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. చిన్న సమస్యను నిర్లక్ష్యం చేస్తే పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ దంతాల సంరక్షణను అలవాటుగా మార్చుకోవాలి” అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ మాట్లాడుతూ “మందిరం ద్వారా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శృతి, ఆలయ సిబ్బంది సాయి కృష్ణ రాజు తదితరులు పాల్గొని శిబిరాన్ని సజావుగా నిర్వహించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్ర శివారు వడ్డేగూడెం గ్రామానికి చెందిన బొజ్జు స్వామి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య సూచన మేరకు కాంగ్రెస్ నాయకులు 50 కేజీల బియ్యం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిఇల్లందుల స్రవంతి మొగలి, మార్కెట్ డైరక్టర్ బాబు, మండల నాయకులు రాజు, రమేష్, వార్డు మెంబర్ రాధిక, స్వామి, కోటి, నర్సయ్య, రాజు, పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ స్కూల్లో సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ప్రారంభం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా గురువారం సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటుచేశారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక పాఠశాలను ఎంపిక చేసి ఒక్కో స్కూల్‌లో 50 మట్టి నమూనాలు పరీక్షించేలా చర్యలు చేపట్టారు. భూసార పరీక్షల అవసరం, వాటి వల్ల రైతులకు కలిగే లాభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి స్కూల్‌లో ఒక ఉపాధ్యాయునికి శిక్షణ ఇచ్చి, మట్టి నమూనాలను స్కూల్‌లోనే పరీక్షించే విధానాన్ని అమలు చేస్తున్నారు. విద్యార్థులు తమ సొంత పొలాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, డీఏవో అంబికా సోని, ఏడీఏ వసంత సుగుణ, పాల్గొన్నారు.

## కొడకండ్ల అభివృద్ధికి సహకరిస్తాం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా అన్ని విధాల సహకారం అందిస్తామని దివంగత మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూధన్ రెడ్డి కుమార్తె ప్రవాస భారతీయులు కూతురు స్వర్ణ దామోదర్ రెడ్డి అన్నారు. గ్రామంలో కుల సంఘాలకు ఆలయాల నిర్మాణానికి, క్రీడా మైదానం, తదితర అవసరాలను స్థానిక సర్పంచ్ మమత సతీష్‌గౌడ్‌తో వారు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు వారికి సన్మానం చేశారు. గ్రామాలలో చేసే పనులలో తోడుగా ఉండాలని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## గౌడ సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు గురువారం రవీంద్ర భారతిలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సినీ హీరో జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కొడకండ్ల మండల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్‌ను రాష్ట్ర గౌడ సంఘం నాయకులతో కలిసి సన్మానించారు. గౌడన్నలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వక్తలు ఆకాంక్షించారు. పాపన్న వారసత్వంతో బహుజనులను ఏకం చేసి పాలించాలన్నారు. సంఘం నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్, వెంకన్నగౌడ్, రంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మోసాలే మిగిలాయి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విమర్శ

**ప్రజాపక్షం/పరకాల :** తెలంగాణలో 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు మోసాలు తప్ప మిగిలింది ఏమి లేదని పరకాల ఎమ్మెల్యే రేవుడి ప్రకాశ్ రెడ్డి విమర్శించారు. గత రెండు మూడు రోజులుగా పరకాల పట్టణంలోని వివిధ వార్డులలో విస్తృతంగా తిరుగుతూ అభ్యర్థుల తరపున ప్రచారాన్ని నిర్వహించారు. 6,7,14,17,18,19 వార్డులలో ప్రచారాన్ని నిర్వహించారు.తెలంగాణలో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు, టిఆర్ఎస్ పార్టీకి లేదని ఆయన మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చింది కేసీఆర్ వల్ల కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సహకారం అందించడం వలన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన విషయాన్ని ప్రజలు ఇప్పటికీ మర్చిపోవడం లేదన్నారు. ఎంతోమంది త్యాగమూర్తులు మేధావులు, ఉద్యమకారుల పోరాట పటిమ వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కాలంలో తెలంగాణ ప్రజలు రాచరిక వ్యవస్థ పోకడలను అనుభవించారని అందుకు ఆవేదనగా ఆ పార్టీని ఎన్నికలలో ఓడించడం జరిగిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సన్నబియ్యం ఉచిత విద్యుత్ ఉచిత బస్సు ప్రయాణం లాంటి ఎన్నో రకాలైన సౌకర్యాలను ప్రజలు కోరిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని ఆయన ఓటర్లకు వివరించారు. పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు.ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలను కట్టబెడతారు అన్న విశ్వాసాన్ని రేవూరి ప్రకాష్ రెడ్డి వ్యక్తం చేశారు కార్యక్రమంలో వివిధ వార్డులకు చెందిన అభ్యర్థులు పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలుపుతు తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం ప్రజల ఆగ్రహానికి గురయ్యారన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోకుండా కేవలం కుటుంబ దోపిడీతో లక్షల కోట్లు దోపిడీ చేసిందన్నారు. నాడు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతోనే ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. స్థానిక సంస్థలలో మున్సిపాలిటీలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి పరచాలని ఖచ్చితమైన ప్రణాళికలతో పనులన్నీ పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. టీజేఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయం వరకు వరంగల్ లోని అన్ని మున్సిపాలిటీలలో తెలంగాణ జన సమితి పార్టీ తమ సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించిందన్నారు. ఈ సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, సాయికుమార్, మహబూబ్ అలీ, సందాని, సంజీవ, గిరిజాల రాజేష్, మల్లేశంపాల్గొన్నారు.

## గెలుపు కోసం ప్రతి ఓటు వేసే అభ్యర్థులను కలవాలి

### మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గంలో, జరిగే మున్సిపల్ ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క ఓటర్ల అభ్యర్థులు కలవాలని, వారు అన్నారు. 1, 11,12, వార్డుల ముఖ్య కార్యకర్తల నేతలతో సన్నాక సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, వార్డు సభ్యుల గెలుపు కోసం కార్యకర్తలు నియంతరం పని చేసి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీచెత్తా చాటాలని, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కడియం మార్కని వివరించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లంపల్లి నాగేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోసం కాంగ్రెస్ నైజం

### బిఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం/పరకాల :**కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ లోనే మోసం ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భా గంగా బుధ, గురువారాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. 6,7,8,9 వార్డులలో అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం కార్నర్ మీటింగ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు తధ్యమన్నారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి పరకాల ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పరకాల పట్టణంలోని అన్ని కాలనీలలో సిసి రోడ్లు మురుగునీటి కాలువలు విద్యుత్ స్తంభాలు పారిశుద్ధ్య సమస్య ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లను పంపిణీ చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి చెందుతుంది అన్నారు. ఆరు మోసపూరిత వాగ్దానాలతో తెలంగాణ ప్రజలు మోసపోయారని రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ నిజస్వరూపం తెలుసుకొని కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో గెలిచిన ఏ ఒక్క అభ్యర్థి పరకాల నియోజకవర్గం తో పాటు పరకాల మండలాన్ని పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించలేదని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే పరకాల మున్సిపాలిటీగా మారిందన్నారు. పరకాల పట్టణంలోని అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేసి ప్రజల మన్ననలను పొందినది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధర్మారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీపై టిఆర్ఎస్ జండా ఎగురుతుందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. 22 వార్డులలో సుమారు 18 వార్డుల వరకు టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందుతారని ధర్మారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆరవ వార్డ్ అభ్యర్థి తుమ్మల రాణి రవి, 8వ వార్డు అభ్యర్థి అడప రాము , ఏడవవాడ అభ్యర్థి దుంపేటి నాగరాజు 9వ వార్డు అభ్యర్థి బండారి కవిత కృష్ణ తో పాటుగా పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు సిద్ధం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ:** భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని, కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరిస్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జిడబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా సిఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు పాలకుర్తిలోని కార్మల్ కాన్వెంట్ హైస్కూల్ ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వర్కల వేదవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. జిల్లా యువత, క్రీడల అధికారి కోదండ రాం మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలలో విజేతలకు కప్పులు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవోలు నర్సయ్య, కజియా రాణి, హెచ్ఎంలు శోభారాణి, రమేష్, ప్రిన్సిపల్ లిజబెత్, శ్రీనివాస్, యాదగిరి,సోమల్లు,అశోక్, రజిత, మంజుల,సుస్మిత, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ బాధితుడికి అందజేత

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం గ్రామంలో గత పది రోజుల క్రితం గుంద్రాత్ పల్లికి చెందిన రవి అనే బాధితుడు తన ఐక్యూ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అనంతరం బాధితుడు కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు పోలీసులు సిఐఈఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఆర్ నెంబరును బ్లాక్ చేసి రికవరీ చేసి కాళేశ్వరం ఎస్ఐ తమాశా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోగొట్టుకున్న బాధితుడికి పోలీస్ సిబ్బంది అందజేసారు.

## బిపి ,షుగర్ పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ దేవేందర్

**ప్రజాపక్షం/కాటారం;**30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ నమోదు చేయాలని డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ దేదవేందర్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక కేంద్రాల పరిధిలో 30 సంవత్సరాలు పైబడిన వారికి గుర్తించి క్షేత్రస్థాయిలో బీపి షుగర్ పరీక్షలు నిర్వహించి సకాలంలో అన్‌లైన్ నమోదు చేయాలని స్పష్టం చేసారు.గుర్తించిన రోగులను తక్షణమే వైద్యులు చికిత్స ప్రారంభించాలని ఆదేశించారు.నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన సిబ్బంది రాబోయో రెండు నెలల్లో తప్పనిసరిగా లక్ష్యాలను సాధించాలని అన్నారు.లేనిచో కమీషనర్ ఆదేశాల మేరకు శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కాటారం,అంబట్‌పెల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యులు మౌనిక,కళ్యాణి,జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లింగా రెడ్డి,మురళీధర్,ఎన్సీడి కన్సల్టెంట్ విజయ్ ,ఏఎన్ఎంలు,సూపర్వైజర్లు,ఎన్సీడి నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ట్రైనీ అధికారుల పర్యటన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుండి 79 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఇన్ సెంట్రల్ సెక్యూరిటీ సర్వీస్ ట్రైనింగ్‌లో భాగంగా పర్యాటక ప్రాంతాలు అయినటువంటి హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయం భద్రకాళీ ఆలయంతో పాటు సిద్దేశ్వర స్వామి, పద్మాక్షి ఆలయాలను సందర్శించారు. పర్యాటక శాఖ గైడ్ దేనబోయిన రవి యాదవ్ వారందరికి చరిత్రను వివరించారు. కేంద్ర పురావస్తు శాఖ అధికారులు కోఆర్డినేటర్ శ్రీకాంత్ దత్త, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్‌పిని సన్మానించిన సాంబశివరెడ్డి



**ప్రజాపక్షం/మంగపేట:** మేడారంలో సమ్మక్క సారలమ్మ మహాజాతర విజయవంతం కావడంలో పోలీసుల పాత్ర అభినందనీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్నాథ్ కేకాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర విజయవంతం చేయడంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పోలీసు ఉన్నతాధికారుల సూచనలతో పోలీసులు విజయవంతంగా పనిచేశారని అన్నారు. కోట్లాది మంది భక్తులు హాజరైన ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు సమర్థవంతంగా పనిచేశారని ప్రశంసించారు. పోలీసుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతర నిర్వహణ ప్రజా ప్రభుత్వంలో విజయవంతమైనదని అన్నా రు.

## కల్యాణ లక్ష్మి, సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మంగపేట :** మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో గురువారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి హాజరై, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటి తహసీల్దార్ మల్లేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, యేసుపాదం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, పూజారి సురేందర్ బాబు, మైపా లాలయ్య, లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

# రాజకీయ సమరం తారాస్థాయికి....



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతోంది. నెక్కొండ మండల నుండి అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బిఆర్‌ఎస్ నేతలు నర్సంపేట పట్టణాన్ని చుట్టుముట్టి ప్రచారంలో దూకుడుగా ముందుకెళ్తున్నారు. ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 30 వార్డులకు ఇంచార్జిలుగా నియమితులైన నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఈ విస్తృత ప్రచారంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డితో పాటు పలురురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మరో వైపు బిఆర్‌ఎస్ నుండి మాజీ ఎంపిపిలు గటిక అజయ్‌కుమార్, జాటోత్ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య, ప్రముఖ న్యాయవాది రమేష్ యాదవ్, వీరస్వామి, నరేందర్ రెడ్డి, సహా పార్టీ శ్రేణులు రంగంలోకి దిగారు. ఉదయాన్నే తమ గ్రామాల్లో కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం రాత్రి వరకు నర్సంపేట 30 వార్డుల్లో తిరుగుతూ రెండు పార్టీల నేతలు ప్రజల సమస్యలను అలకిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నెక్కొండ నేతల దూకుడుతో నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలు జిల్లా రాజకీయాల్లో క కొత్త వేడి పుట్టిస్తున్నాయి.

# పాపన్న విగ్రహం...పగిలిపోతున్న విలువలు?



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో 2024లో ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా వైఎస్‌ఆర్ సెంటర్ ప్రాంగణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గౌడ కులస్తులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ సెంటర్‌ను పాపన్న సెంటర్‌గా పిలవాలన్న భావనతో బోర్డు బోర్డు సైతం ఏర్పాటు చేసి పాపన్న ఆశయాలకు గుర్తుగా ఆ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. అయితే కాలం గడిచే కొద్దీ పరిస్థితి మారింది. పాపన్న విగ్రహం వద్ద సంరక్షణ లోపించడంతో విగ్రహంలోని కొన్ని రకాల భాగాలు పగిలిపోయి, రంగులు చెరిగిపోయి, ప్రస్తుతం చూడడానికి అంధ వికారంగా కనిపిస్తోంది. ఇది అక్కడికి వచ్చే ప్రజలను, ముఖ్యంగా పాపన్న అభిమానులను కలిచివేస్తోంది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనే వారు కేవలం ఒక విగ్రహం కాదు అది ఒక పోరాట చరిత్రకు ప్రతీక, అలాంటి మహనీయుని విగ్రహం ఈ స్థితిలో ఉండడం పట్ల మనమే ఆయనను ఇలా మరిచిపోయామా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కార్యక్రమాల వేళ పూలమాలలు వేయడం వరకే పరిమితమై, ఆ తర్వాత సంరక్షణపై నిర్లక్ష్యం చూపడం సరైనదేనా అనే చర్చ మొదలైంది. విగ్రహం ఆవిష్కరణకు ముందుండి పనిచేసిన నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సంఘాలు ఈ విషయంపై మరోసారి దృష్టి సారించాల్సిన అసవరం ఎంతైనా ఉంది. విగ్రహాన్ని మరమ్మత్తులు చేసి రంగులు వేసి, చుట్టుప్రక్కల పరిశుభ్రతను కాపాడడం ద్వారా పాపన్న ఆశయాలకు నిజమైన గౌరవం చెల్లించినట్లవుతుంది. విగ్రహం రంగులు పగిలిపోవడం కంటే బాధాకరం మన బాధ్యత భావం పగిలిపోవడం. పాపన్నను గౌరవించాలంటే ఆయన పేరుతో కార్యక్రమాలు చేయడమే కాదు, ఆయన గుర్తులను కాపాడుకోవడం కూడా మన బాధ్యతనే అన్న ఆలోచన ఈ ఘటన మనకు గుర్తు చేస్తోంది. ఇలా జరగడం పట్టించుకోకపోవడం బాధాకరమని పలు వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చెట్ల పొదలతో నిండిన రోడ్డుకు మోక్షం



**ప్రజాపక్షం /సంగెం:** సంగెం మండలం లో గవిచర్ల గ్రామంలోని 5వ వార్డులో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులోని సి.సి. రోడ్డు ఇన్నాళ్లు చెట్ల పొదలతో నిండిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారగా.. గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య ఆధ్వర్యంలో ఆ పొదలను తొలగించి రోడ్డుకు మోక్షం కల్పించారు.ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్, 5వ వార్డు సభ్యులు బాషిపాక అశోక్ ప్రత్యేక చొరవ తీసుకొని పారిశుద్ధ్య, విద్యుత్ దీపాల మరమ్మతు పనులను వేగవంతం చేశారు. పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది ఈ పనులను పూర్తి చేస్తున్నారు. అలాగే గ్రామంలోని పిఎంశ్రీ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ఆవరణలో పారిశుద్ధ్య పనులను కూడా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని మిగిలిన వార్డుల్లోనూ పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ పనుల్లో కారోబార్ వెంకటేశ్వర్లు, ఎలక్ట్రీషియన్ రాంబ్రహ్మం, పంచాయతీ సిబ్బంది ఏలియా, రవి, రాజు, సారయ్య, సాంబ, లక్ష్మి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి ఫలితాలు సాధించాలి

### డిఎంహెచ్ఒ డాక్టర్ బి.సాంబశివరావు

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారి వరకు సమన్వయంతో పనిచేసి ఫలితాలు సాధించాలని, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశపు మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికలను ప్రభుత్వము నిర్దేశించిన ప్రకారం సేవలందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. ఎవరైనా సమయపాలనను పాటించకుంటే వారి పైన ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపినారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడానికి చర్యలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తార్ అహ్మద్, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసన్న లక్ష్మి, క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సరిత, డబ్ల్యూహెచ్ఒ కన్సల్టెంట్ ఎన్‌సిడి డాక్టర్ సత్యేంద్ర నాథ్, టిబి కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సి, డిప్యూటి డెమో అనిల్ కుమార్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో విద్యుత్ మరమ్మతులు



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ పట్టణంలోని 11వ వార్డు, పోలీస్ స్టేషన్ రోడ్డు పరిధిలో నూతన 11 కెవి విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసే పనులను గురువారం విద్యుత్‌శాఖ, గ్రామ పంచాయతీ పాలకవర్గం అధికారుల సమన్వయంతో ప్రారంభించారు. విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలిగిస్తున్న పాత లైన్లు, అడ్డంకులను తొలగించి కొత్త ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ పనులు చేపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా నూతన సర్పంచ్ పాలకవర్గం మండల కేంద్రంలో మౌళిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, 11వ వార్డు సభ్యులు రామారావు, శిరీష, రాము, 10వ వార్డు సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్, చల్లా పాపిరెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ పనులతో పట్టణంలో విద్యుత్ సమస్యలు తగ్గి, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నెక్కొండ సర్పంచ్‌ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే సమావేశం అనంతరం గురువారం నెక్కొండ మండల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, బిసి నేత పెండ్యాల హరిప్రసాద్‌ను మండల సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షులు మాదాసు రవి, కార్యదర్శి పడాల రవికుమార్, ఉపాధ్యక్షులు యాసం కుమారస్వామి, కోశాధికారి బొల్లం రాములు, సంఘం సలహాదారులు గౌరవ సభ్యులు బైరు కుమారస్వామి, సుంకరి ప్రసాద్, చిన్నకొర్పోలు సంఘం అధ్యక్షులు ఆత్మకూరి సతీష్, అలాగే శ్రీనివాస్, సారంగపాణి, సారయ్య, బండారి అనిల్, ఈదుల యాకయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ జీనియస్ అవార్డ్స్ గెలుచుకున్న సెయింట్ ఆమెన్ హై స్కూల్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** విద్యార్థులు సుచీర్ ఇండియా వారు నిర్వహిస్తున్న 33వ సివి రామన్ యంగ్ జీనియస్ టాలెంట్ టెస్టులలో సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీమాబాద్ ప్రాంతంలో గత సెయింట్ ఆమెన్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షత వహించారు. సభాధ్యక్షురాలు మాట్లాడుతూ పాఠశాలలో ఐఐటి నీట్ వంటి సబ్జెక్టులను కార్పొరేట్ స్థాయి నాలెడ్జ్‌ను అతి తక్కువ ఫీజులతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదువలననే సుచీర్ ఇండియా వంటి అనేక పోటీ పరీక్షలలో తమ విద్యార్థులు సత్తా చాటుతున్నారని అన్నారు. ఈ పరీక్షలో 9వ తరగతికి చెందిన ఎం సార్థక్ 8వ తరగతికి చెందిన ఎం సాయి రూపిని జిల్లా స్థాయి ప్రథమ స్థానం సాధించి హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షలలో ద్వితీయ స్థానం సాధించి సంస్థ వ్యవస్థాపకుల ద్వారా సన్మానించబడ్డారని తెలిపారు. నిరంతర శ్రమ పట్టుదల ద్వారా మాత్రమే ఇటువంటి విసయాలు దాసోహం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పంబల్ల వినీత్ ను మీ మీరు నన్ను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలంటూ గురువారం కుటుంబ సభ్యులతో కలిసి వార్డు, దుకాణాలలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వంకమాల పంబల్ల వినీత్, మాట్లాడుతూ, మి బిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి మీ ఓట్లు వేసి గెలిపించగలరని మీ ముందుకు వస్తున్న నన్ను దీవించి గెలిపించాలంటూ పట్టణంలోని 11వ వార్డులో మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా కౌన్సిలర్ గా గెలిపిస్తే 11వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచుతానని ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.కుమ్మరి సురేష్, కృపాచారి, మండల అధ్యక్షులు మల్లేశం, బాలకృష్ణ, బాల్రాజ్, నర్సింలు, హరికృష్ణ, పోచయ్య, మల్లేష్ యాదవ్ తో కుటుంబ సభ్యులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు:** మున్సిపల్ ఎన్నికల్లోబిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11, 15, 16వ వార్డుల్లోబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కర్నె నాగరాజు, చకిలేల అలివేణి నాగరాజు, ధరావత్ జైసింగ్ నాయక్ గెలుపు కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకేబిఆర్ఎస్ పై నిందలు వేసి కేసులు, నోటీసుల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మున్సిపల్ ఎన్నికల్లోబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని అన్నారు.బిఆర్ఎస్ హయాంలోనే తొర్రూరు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం చలిలేల అలివేణి నాగరాజు, కర్నె నాగరాజు, ధరావత్ జైసింగ్‌నాయక్‌లు మాట్లాడుతూ వార్డు ప్రజలకు అండగా ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురుబిఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లోబిఆర్ఎస్ వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు... బిఆర్ఎస్ శిక్ష అనుభవించక తప్పదు



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయ డంకా మోగిస్తుందని బిజెపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల విజయ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బిజెపి లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శిక్ష పడుతుందనే భయంతో కేటీఆర్ హరీష్ రావులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. చట్ట వ్యతిరేకమని తెలిసినప్పటికీ సొంత కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేసిన దరిద్రులు వాళ్లని నిలదీశారు. గత బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోగా, అదే దారిలో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నట్లు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి బిజెపి భయం పట్టుకుందని, అందుకే బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించారు. కేంద్రం నుండి నిధులు వస్తేనే తెలంగాణలో పాలన నడుస్తుందని, పీసీసీ మహేష్ గౌడ్ గుర్తించాలని ఎద్దేవా చేశారు. మున్సిపల్ పరిధిలో మంజూరైన రైల్వే లైన్, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర కేంద్రం మంజూరి చేసినవేనని గుర్తు చేశారు. తామే నిధులు కేటాయించామని చెప్పుకున్న హరీష్ రావు దమ్ముంటే గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి నిరూపించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా, పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదని నిలదీశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకున్న హరీష్ రావు నిధులను, అభివృద్ధి పథకాలను సిద్దిపేటకు తరలించినట్లు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆరెస్ పార్టీ, హరీష్ రావుకు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని తెలిపారు. దేవుడు వరం ఇచ్చినా పూజారి అడ్డు పడినట్లు చేసిన వ్యక్తి హరీష్ రావు కాగా, మజీద్ ముందున్న డబ్బాలను తీపిస్తే వాళ్ళకు ఇప్పటికీ న్యాయం చేయలేదని నిలదీశారు. అవసరాలను మరిచి, అవసరం లేని నిర్మాణాలు చేపట్టి కమిషన్లు దండుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు సింగం సత్తయ్య, కప్పర ప్రసాదరావు, ఎల్లు రాంరెడ్డి, నందన్ గౌడ్, మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలలో "ఛాంపియన్‌గా బైరాన్‌పల్లి"



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను పాఠశాల స్థాయినుంచే ప్రోత్సహించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారి ప్రతిభను చాటడానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందే "సీఎం కప్" ముఖ్య ఉద్దేశం అని ధూల్మిట్ట మండల కన్వీనర్ ఎంఈఓ మీనాంజనేయులు, ఎంపిడివో వీరరాజులు పేర్కొన్నారు. ధూల్మిట్ట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అభివృద్ధి అధికారి వీరరాజు అధ్యక్షతన, ధూల్మిట్ట మండల సీఎం కప్ కన్వీనర్ ఎంఈఓ మీనాంజనేయులు ఆద్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీలలో కబడ్డీ బాలుర విభాగంలో మొదటి బహుమతి ధూల్మిట్ట, రెండవ బహుమతి కూటిగల్, బాలికల విభాగంలో బైరాన్‌పల్లి, కోకో, వాలీబాల్ బాయ్స్ మరియు గర్ల్స్ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ఐదు పథకాలతో ఓవరాల్‌గా మండల ఛాంపియన్‌గా బైరాన్‌పల్లి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారిని స్థానిక నాయకులు అధికారులతో కలసి మాజీ జడ్పిటీసీ గిరి కొండల్ రెడ్డి, ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డి, జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్, బైరాన్‌పల్లి సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, దుబ్బతండా సర్పంచ్ పాల్త్య రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు అభినందించారు. బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శులు ఎ. సిద్దేశ్వర్, కె.శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం రాజు, ధూల్మిట్ట, బైరాన్‌పల్లి పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు వెగ్గళం సతీష్, కె.తిరుపతి, ధూల్మిట్ట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. కరుణాకర్ రెడ్డి, వివిద పాఠశాలల పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

## కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి...



**ప్రజాపక్షం/రామాయంపేట:** కేంద్ర నిదులతోనే గ్రామాల అభివృద్ధి సాద్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం రామాయంపేటకు వచ్చిన సందర్బంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి మాట్లాడారు. నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఎంతో మంది నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాద్యమవుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజేపీ అభ్యర్థులను కొంత మంది బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మా కార్యకర్తల జోలికి వస్తే ఎవరిని చూడమని అలాంటి వారిని తొక్కేస్తామని, తీహార్ జైల్లో చిప్పకూడు తినిపిస్తామని ఘాటుగా హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా వచ్చిన ఎంపీ మాట్లాడుతూ రామాయంపేట నియోజకవర్గం పోయిందే కాంగ్రెస్ హయంలో అని అయితే అప్పటి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. రామాయంపేట మున్సిపాలిటిని దత్తత తీసుకున్న హరీష్‌రావు ఎన్ని నిదులు తెచ్చాడో చూపెట్టాలని సవాల్ చేశారు. రెవెన్యూ డివిజన్ తెచ్చామని చెప్తున్న పద్మ ఆర్డీవో కార్యాలయం ఎక్కడ ఉందో ప్రజలకు చూపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడిందన్నారు. పేట మున్సిపాలిటిలో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో కాంగ్రేస్, బిఆర్ఎస్‌లకు చూపిస్తామన్నారు. బిజెపి కి ఓటు వేస్తే రామాయంపేటను తిరిగి నియోజకవర్గంగా చేసే బాద్యత నేనే స్వయంగా తీసుకుంటానని ఎంపీ ప్రకటించారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షులు మల్లేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు, నాయకులు వెల్మల సిద్దరాములు, బక్కయ్యగారి యాదగిరి, పట్టణ అద్యక్షులు శీలం అవినాష్‌రెడ్డితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి దివ్య పడి పూజలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 12వ ఉత్తరాషాడ నక్షత్ర దివ్య పడి పూజ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజలో మాదాపూరం చంద్రశేఖరం రాజ్యలక్ష్మి, స్వామి శెట్టి శ్రీదేవి ప్రభాకర్ దంపతులు పాల్గొని పూజ నిర్వహణ అర్చకులు మధ్యప్రదేశ్ రాష్ట్రం నివాసితులు ప్రాన్స్ దుబేది బృందం, ఆలయ గురుస్వాములు స్వామి ఆధ్వర్యంలో పూజులు నిర్వహించారు. 18 మెట్లపై కొబ్బరి కాయలు, పూలు పండ్లు వస్త్రాలచే అలంకరణ చేయగా కలుష పూజలో గౌరమ్మ అలంకరణ చేసి గంగా పూజలో 18 కలశాల పై వినాయకుని పూజతో మొదలుకొని తాంత్రియ పద్ధతి విధానంలో పూజలు కొనసాగించారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట లో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పాపన్నపేటలోని ప్రధాన కూడలి చౌరస్తాలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఉదయం అభిషేక సేవలు, చందనోత్సవం, స్వామివారికి చంద్రంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు విశ్వనాథ శర్మ, దిగంబర శర్మ, నవీన్ శర్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. క్షేత్రపాలకులు కాలభైరవ స్వామి, ప్రధాన ఆలయంలో ప్రసన్నాంజనేయ స్వామి వారలను వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ప్రత్యేక విశేష పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రసన్న ఆంజనేయ స్వామి వారలను దర్శించుకుని తీర్థ అన్నప్రసాదాలను స్వీకరించారు.

## జిల్లా ఎస్‌పిని సన్మానించిన సాంబశివరెడ్డి

**ప్రజాపక్షం/మంగపేట:** మేడారంలో సమ్మక్క సారలమ్మ మహా జాతర విజయవంతం కావడంలో పోలీసుల పాత్ర అభినందనీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి జిల్లా పోలీస్ బాస్ తో మాట్లాడుతూ, మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర విజయవంతం చేయడంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పోలీసు ఉన్నతాధికారుల సూచనలతో పోలీసులు విజయవంతంగా పనిచేశారని అన్నారు. కోట్లాది మంది భక్తులు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు సమర్థవంతంగా పనిచేశారని ప్రశంషించారు. పోలీసుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతర నిర్వహణ ప్రజా ప్రభుత్వంలో విజయవంతమైనదని అన్నారు.

## మహిళ సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రమైన కౌడిపల్లి లో నూతనంగా మంజూరైన మహిళా సమాఖ్య భవనం కు పంచాయతీ పరిధి బతుకమ్మ తండాలో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడకు గురువారం గ్రామ సర్పంచ్ మండల ఫోరమ్ అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ తన పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనంతో డ్వాక్రా గ్రూప్ మహిళల సమావేశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మారుతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ వార్డు సభ్యులు, మక్బూల్, సింగూరి దేవేందర్, మురళి నాయక్, రమేష్ నాయక్, లక్ష్మి శరత్ కుమార్, నాయకులు సంధ్య గళ్ళ మల్లేష్ పటేల్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు, చంద్రం కిషోర్ గౌడ్ పాషా, మోహన్ నాయక్ కారోబార్ ఎల్లం పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** ములుగు జిల్లా మండలం ఐలాపురం గ్రామానికి చెందిన కోడ తిరుపతి, ఈశ్వరి దంపతుల కుమార్తె మేడారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తూ 02022026 తారీకున హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది, ఈనెల 6,7,8, తారీకున నిజామాబాద్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా మారుమూల ఏజెన్సీ అటవీప్రాంతమైన ఐలాపూర్ గ్రామం నుండి ఒక ఆదివాసి గిరిజన విద్యార్థిని రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడపోటీలకు ఎంపిక కావడంతో హర్షంవ్యక్తంచేస్తూ జాతీయస్థాయి క్రీడలలోపాల్గొని ఐలాపూర్ గ్రామంతో కన్నాయిగూడెం మండలానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరుతున్నారు.

## భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** పెండింగ్లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ ) బి .ఎస్ లత రెవిన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.రెవెన్యూ సిబ్బందితో భూ భారతి పెండింగ్ దరఖాస్తులు , ఓటరు జాబితా సవరణ , ఇరిగేషన్ ట్యాంక్స్ సెన్సెక్స్ సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, సర్టిఫికెట్లు ప్రజలకు అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో అనంతరం బి ఎల్ ఓ ,గ్రామ పాలన అధికారులతో (జిపిఓ ) ఏర్పాటుచేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేసి వివరాలు సరిచూడాలన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు.అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని, వయస్సు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫోటోలు ,ఆధార పత్రాలను పరిశీలించాలని ఫారమ్ 6, 7, 8లను సక్రమంగా స్వీకరించాలని అన్నారు.స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ,ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు .డూప్లికేట్ నమోదులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, మొబైల్ యాప్‌ల ద్వారా డేటా అప్‌లోడ్ చేయాలని, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అందరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పట్టణ, గ్రామ, వార్డు స్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువైనదని గుర్తుచేశారు. ఎన్నికల స్వచ్ఛతకు అందరూ సహకరించాలని కోరారు. బాధ్యతాయుతమైన పని విధానం అవసరమన్నారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. తదనంతరం గ్రామాల్లోని చెరువుల యొక్క గణాంకాలు నీటి పారుదల శాఖ తో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ఉండేలా చూడాలని జిపివోలను అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అబ్దుల్ మాజిద్, డిప్యూటీ తాసిల్దార్ సుమన్ ,ఆర్ ఐ జీవన్ , రెవెన్యూ సిబ్బంది, జీపివోలు, బి ఎల్ వోలు,తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా భూ సేకరణ పనులు: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** భూ సేకరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణలో వివిధ దశల పురోగతిని ఆయన సమీక్షించారు. యూనిట్ 1 పరిధిలో అవార్డు, పీఎస్ దశలో, పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియకు సంబంధించిన, యూనిట్ 2 పరిధికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ పనులను ఒక వారంలోపు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జేసి బెన్ షా లోమ్, ఆర్డీవోలు, ప్రత్యేక ఉప కలెక్టర్‌లు, ఇంజనీర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** క్యాన్సర్ నివారణ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. గురువారం రోజున ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల, పెద్దపల్లి నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సూచించిన క్యాన్సర్ నివారణ చర్యలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని, వాటిని ఆచరించి తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సానిటరీ నాప్కిన్లను అందించాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. బాలికలు మరియు మహిళలు ప్రతి నెల స్వయంగా బ్రెస్ట్ స్క్రీనింగ్ చేసుకోవాలని, ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు. ఎం ఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో మొదటిసారి కీమోథెరపీ చేయించుకున్న రోగులకు తదుపరి కీమోథెరపీ చికిత్స అందించేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలో 10 పడకలతో క్యాన్సర్ కేర్ ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. కె. రాజమౌళి, వైద్య అధికారులు డా. లక్ష్మీ భవాని, డా. సంయుక్త, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎన్. శ్రీనివాస్, ఎం. బాలకృష్ణ, కె. సంకీర్తన, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, మధుసూదన్, టి. రాజేష్, కె.రమేష్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలోచించి ఓటు వేయండి... అభివృద్ధి చేసి చూపిస్తాం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఓటర్ మహాశయులు ఆలోచించి బిఆర్ఎస్ నాయకులకు ఓటు వేస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ నిత్యం సునీత అన్నారు. గురువారం పట్టణంలోని15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ,కౌన్సిలర్ అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించాలని వారికి మద్దతుగా 15 వార్డులో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం మాజీ చైర్పర్సన్ ముత్యం సునీత మాట్లాడుతూ బాధలో ఉన్న ప్రచారం చేస్తున్నా ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండి.ఈ మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే సుందరంగా అభివృద్ధి చెందుతున్నారు. కావున ప్రతి ఒక్క ఓటు కారు గుర్తుపై వేయాలని ముత్యం సునీత ఓటర్లను వేడుకున్నారు. తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు 15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తిరిగి 15వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే తన భర్త స్వర్గీయ ముత్యం రమేష్ గౌడ్ ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని కోరారు. 15వ వార్డు ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. 15వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు మంచినీటి సరఫరా వంటి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఐతరాజు పల్లి సర్పంచ్ భూమేష్ కుమార్, మొలుగురి అంజయ్య గౌడ్, రమణ, సాజిద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండంలో అరాచక పాలన సాగుతుందని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ అన్నారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 23, 52, 53, 54, 55, 41, 35 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంచార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని అయనఅన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లో రాష్ట్ర ప్రజలను ఆశ పెట్టి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిందని అన్నారుప్రజలు ఆశపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ప్రజలు ఆశపడడం తప్పు కాదు కాంగ్రెస్ పార్టీ మోసం చేయడం తప్పని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు చేసింది ఏమీ లేదని, రాష్ట్రంలో ఏవర్గం కూడా సంతోషంగా లేదని ఆయన అన్నారు.ఈ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే వారి పరిపాలన బాగుందని, ఒప్పుకున్నట్లే అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఇదే మంచి సమయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో మూల విజయ రెడ్డి ,కౌశిక ,హరి, నడిపెల్లి మురళీధర్ రావు ,నారాయణ,దాసు, మారుతి, అచ్చే వేణు, బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు సిలవెర రవి ,నీరటీ శ్రీనివాస్, ఇనుముల సత్యం ,సత్యవతి ,చంద్రమౌళి, గుండా కిషన్ , నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ, ఎస్సీ సాల్కర్షిప్, మున్సిపల్ ఎలక్షన్స్‌పై సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, బీఎల్‌వోలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, డూప్లికేట్ ఓటర్లు లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఈ మీటింగ్‌లో జేసి బెన్ షా లోమ్, ఆర్డీవోలు, డీఎస్‌డీవో విక్రమ్, డీఆర్డీవో వసంత, తహశిల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీకి కదం తొక్కిన ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఏఐజాక్టో ఆధ్వర్యంలో దేశవ్యాప్త పెండింగ్ సమస్యల సాధనకై ఢిల్లీలో ఉపాధ్యాయులు భారీగా కదం తొక్కారు. అనంతరం ఎస్టీఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చావ రవి మాట్లాడుతూ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను కేంద్రం విరమించాలన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు, నూతన జాతీయ విద్యా విధానం 2020 ఉపసంహరణ కోరారు. పాఠశాలల విలీనం, మూసివేత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఢిల్లీ నగరానికి ఏఐజాక్టో ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో ఉపాధ్యాయులు తరలివెళ్లారు. జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రోజా, ఉపాధ్యాయులు భారీగా ఈ పోరాటంలో పాల్గొనడం జరిగింది.

## 5వ వార్డు అభివృద్ధే లక్ష్యం: మిద్దెపాక భాస్కర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** 5వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ఆపిల్ గుర్తుకు ఓటేసి తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే నాయకుడిలా కాదు, సేవ కునిలా పనిచేస్తానని, మీలో ఉంటూ మీ వెంటే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మిద్దెపాక భాస్కర్ కోరారు. గురువారం భాస్కర్ ఆధ్వర్యంలో వార్డులోని కాలనీలలో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అయోబ్, అనిల్, సంపత్, శివ, మహేష్, రాజు, విజయ్, కార్తీక్, శ్రీధర్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు గౌడ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన సంఘం నాయకులు సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌ను ఘనంగా శాలువాతో సన్మానించి షీల్డ్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రజ హాస్పిటల్ ఎండీ డా. శివ, విజయ్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, సుధాకర్, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీడీవో లావణ్య, సర్పంచ్ జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలలో భాగంగా మండల స్థాయి కబడ్డి, ఖోఖో, వాలీబాల్, చెస్, కరాటే ఎంపిక పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నెల్లుట్ల జానకి, హెచ్ఎం విజయ, డిటీ రామారావు, ఏఎస్ఐ సంజీవ్‌రావు, ఉపాధ్యాయులు సుమలత, శైలజ, కరాటే శిక్షకులు విక్రాంత్ పాల్గొన్నారు.